క్లుప్తంగా

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

రాజానగరం: గ్రామంలో గత కొంత కాలంగా బిక్షాటన చేసుకుంటూ ఉన్న ఓ వృద్ధుడు బుధవారం మృతి చెందాడు. స్థానిక సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ఎదురుగా ఉన్న బిరియాని పాయింట్ వద్ద కరెంటు స్తంభానికి జార నిలబడి ప్రాణాలు విడిచాడు. అయితే అతన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో సర్పంచ్ కుందేటి ప్రసాద్ గమనించి పోలీసులు సమాచారం అందించాడు. అతను ఎవరు, ఎక్కడి నుంచి వచ్చాడు అనే విషయాలు తెలియకపోవడంతో అనాథగా భావించి సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించారు.

చెకిముకి టెస్ట్‌లో సాయిప్రణవ్ ప్రతిభ



బహుమతి అందుకుంటున్న సాయిప్రణవ్

మధురపూడి: చెకిముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థి నాగేశ్వర సాయిప్రణవ్ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించాడు. ఇటీవల జన విజ్ఞాన వేదిక నిర్వహించిన ఈ టస్ట్‌లో ఉత్తమ విజ్ఞాన్ని ప్రదర్శించడంతో జిల్లా విద్యాశాఖ అధికారి వాసు దేవరావు చేతుల మీదుగా సిల్వర్ పతకాన్ని అందుకున్నాడు. సాయిప్రణవ్ జెడ్పీటీసీ సభ్యుడు కర్రి నాగేశ్వరరావు మనుమడు.
బహుమతిగా అందుకున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కడియం: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మురమండ గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రజకులపేట రామాలయం వద్ద జరిగిన ఈ శిబిరం డాక్టర్ ఎన్.జెస్సీసుప్రియ ఆధ్వర్యంలో 67 మందిని పరీక్షించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీగోవింద క్షేత్రంలో పవిత్రోత్సవాలు



స్వామివారికి హోమం నిర్వహిస్తున్న అర్చకులు

సీటీఆర్ఐ: స్థానిక లాలాచెరువు వద్ద ఉన్న గోవింద క్షేత్రంలో వార్షిక పవిత్రోత్సవాలు ఈ నెల 27 నుంచి వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఆఖరి రోజు కావడంతో స్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తవ్వకాలు

- పట్టించుకోని అధికారులు
- ట్రాక్టర్లను అడ్డుకున్న రైతులు



సింగవరం కైలాసభూమి రోడ్డు ఏటిగట్టుపై ట్రాక్టర్లను అడ్డుకునేందుకు వేచి ఉన్న రైతులు

సీతానగరం: అనుమతి లేని ర్యాంపుల నుంచి అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపి ట్రాక్టర్లపై తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ట్రాక్టర్లపై ఇసుక రవాణ చేస్తూ అతి వేగంగా నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మండలంలో వంగలపూడి, మునికూడలి ర్యాంపు నుంచి ఉచిత ఇసుక తీసుకువెళ్లవచ్చని ప్రకటించింది. అయితే గోదావరి నీరు ఉండడంతో ఇసుక తవ్వకాలు ఇంకా ప్రారంభించలేదు. కానీ అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇసుకను అనుమతి లేని ర్యాంపుల నుంచి తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో రాత్రిళ్లు తరలిస్తున్నారు. సింగవరం కై లాసభూమి రోడ్డు నుంచి వందలాది ట్రాక్టర్లతో ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు. అయితే బుధవారం ఉదయం రైతులు ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఈ ట్రాక్టర్ల వల్ల పంటలు పాడైపోతున్నాయని వాపోతున్నారు. వాహనాలు వేగంగా వెళ్లడం వల్ల దుమ్ము ఎగసి పంటలపై పడి పెరుగుదల నిలిచిపోతుందని దీనివల్ల పంటలను కోల్పోతున్నామని చెబుతున్నారు. రైతులు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను కైలాస భూమి రోడ్డు నుంచి ఇసుక ట్రాక్టర్లు వెళ్లడానికి వీలు లేదని తెలిపారు. అధికారులు కచ్చితమైన సమాచారం ఇవ్వకుండా ఇసుక ట్రాక్టర్ల యజమానులను అయోమయంలో ఉంచుతున్నారని, ప్రభుత్వం ఇసుక ఉచితమని, అనుమతి ఇచ్చిన ర్యాంపు నుంచి తీసుకువెళ్లడానికి పర్మిషన్ ఉన్నా, వంగలపూడి ర్యాంపు నుంచి తవ్వకాలు జరగనీయడం లేదని ట్రాక్టర్ల యజమాను, డ్రైవర్లు అంటున్నారు.

రైతుకు మేలు చేసేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

పెదపూడి: రైతులకు మేలు చేయడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి గ్రామం సావరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. అలాగే రైతు పండించిన ధాన్యాన్ని వారికి నచ్చిన రైసు మిల్లుకు విక్రయించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

సంపరలో పడిపూజ



పడి పూజ చేస్తున్న భక్తులు

పెదపూడి: సంపర గ్రామంలో బుధవారం రాత్రి అయ్యప్పస్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు. గ్రామంలో సుమారు 200 మంది స్వాములు ఏర్పాటు చేసుకున్న పీఠం వద్ద పూజలు చేశారు. ప్రముఖ పండితుడు ఖండవిల్లి హనుమంతాచార్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు

రాజమహేంద్రవరం రూరల్: సమాజంలో ప్రతి పౌరుడు అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని రాజమహేంద్రవరం రేంజ్ ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు ఎన్వీ భాస్కరరావు, డి.వాసుకృష్ణ, వై.సతీష్ పేర్కొన్నారు. హుకుంపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా ఎంపీడీవో డి.శ్రీనివాసరావు అధ్యక్షతన సచివాలయ ఉద్యోగులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు భాస్కరరావు, వాసుకృష్ణ, సతీష్ మాట్లాడుతూ ఆర్థిక, రాజకీయ, సాంఘిక అభివృద్ధికి అవినీతి పెద్ద అవరోధంగా మారిందన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులపై ఒక ప్రత్యేక చట్టం ఉందన్నారు. ఉద్యోగులు లంచం తీసుకుని పట్టుబడితే శిక్ష కఠినతరంగా ఉంటుందన్నారు. కేసు నిరూపణ అయితే ఉద్యోగంను కోల్పోవడంతో పాటు, ఇతర బెనిఫిట్లు కోల్పోతారన్నారు. అనంతరం ఎంపీడీవో డి.శ్రీనివాసరావు ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్అండ్ఆర్డీ సునిల్ ఆర్మ్‌స్ట్రాంగ్, పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

రాజమహేంద్రవరం రూరల్: ఇంటి నుంచి వెళ్లిన తన కుమారుడు ఇప్పటివరకు తిరిగిరాలేదని పెదపూడి మండలం జి.మామిడాడ గ్రామానికి చెందిన షేక్ హబీబాబేగం బుధవారం బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌హబీబాబేగం కుమారుడు 30 ఏళ్ల షేక్ అన్వర్ భార్యతో కలిసి హుకుంపేట డీ బ్లాకులో నివాసం ఉంటున్నాడు. ఈనెల 11వ తేదీన అన్వర్ అతని బావమరిది షేక్‌జాఫర్‌తో గొడవపడ్డాడు. ఆరోజు జాఫర్ హబీబా బేగంకు ఫోన్ చేసి అన్వర్ తాగి వచ్చి తనను కొట్టాడని ఒకసారి వచ్చి మాట్లాడాలని తెలిపాడు. 12వ తేదీ హబీబాబేగం హుకుంపేట డీ బ్లాకుకు వచ్చేసరికి అన్వర్ భోజనానికి రాలేదు. అప్పటి నుంచి ఇంటికే రాలేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొంది. ఈ మేరకు బొమ్మూరు పోలీస్‌స్టేషన్ ఎస్సై సీహెచ్‌వీ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వుమెన్ క్రికెట్ పోటీలు ప్రారంభం



బాలికల క్రికెట్ టీం

రాజానగరం: స్థానిక ఆదికవి నన్నయ యూనివర్సిటీ, కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించే వుమెన్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం ప్రారంభించారు. గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల నుంచి హాజరైన క్రీడాకారుల నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 15 మందిని యూనివర్సిటీ జట్టుగా ఎంపిక చేశారు. వచ్చే నెల 15 నుంచి మైసూరు యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీల్లో వీరు పాల్గొంటారని స్పోర్ట్స్ బోర్డు ఇన్‌చార్జి సెక్రటరీ, రిజిస్ట్రార్ జి.సుధాకర్ తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి పరామర్శ



బూరుగుపూడిలో యర్రంశెట్టి రాజేశ్వరి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: కోరుకొండ మండలంలో పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా బుధవారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, ఓదార్చారు. బూరుగుపూడికి చెందిన నక్కపల్లి రాణి, యర్రంశెట్టి రాజేశ్వరి, మందా రాంబాబు, నీలపాల అరుణ, మంచాల అప్పలకొండ, బోడెం శ్రీరాములు, మేనిడి సీతారామరాజు, కాల్ల సుబ్బారావు భార్య ఇటీవల మరణించారు. వీరి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. రాజానగరం మండలంలో పలు బాధిత కుటుంబాలను కూడా రాజా పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు కంటే వినయ్‌తేజ, కొండపల్లి దుర్గారావు, మేకా నెహ్రూరాజు, పిట్టా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచి, సికింద్రాబాద్
డి.నెం.5-9-76, 2వ & 3వ అంతస్తులు, ప్రభాత్ టవర్స్, యస్‌బిఐ అమరావతి LHO ఎదురు, చాపెల్ రోడ్డు, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500001. E-mail ID: team1samb.sec@sbi.co.in, Tel: 040-23251902

[నిబంధన 8(6) చూడండి] స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకోవలసిన 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఋణదాతకు మార్టిగేజ్ చేసిన / చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడినది, సదరు ఆస్తులను ఋణదాతచే "ఎక్కడ ఉన్నదీ అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై తేది.16.11.2024 అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడును. ... 9) శ్రీ మానుకొండ సత్తిరెడ్డి, 47-1-14/1, ... రాజమండ్రి-533103, తూర్పు గోదావరి జిల్లా, ఏ.పి. నుండి ఋణదాతకు బకాయిపడిన మొత్తం అగు ది.31.08.2024 నాటికి రూ.35,12,87,235/- ... మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు ... వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయాల్సిన బయానా, వేలం తేదీ & సమయాలు మరియు బిడ్ పెంపుదల మొత్తాలు ఈ దిగువ పేర్కొనబడినవి:

వేలం తేది: 16.11.2024, వేలం సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 3.00 గం॥ల వరకు

లాట్-1: సామర్లకోట యస్ఆర్ఓ. నందు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.3979/2014, తేది.04-12-2014 ప్రకారము శ్రీమతి రొంద సుస్మిత, భర్త: ఆర్.శ్రీనివాసరెడ్డి కి చెందిన యం॥ 0.90 సెంట్లు విస్తీర్ణముగల ఆస్తి ...
రిజర్వుధర: రూ.1,09,00,000/-; బయానా: రూ.10,90,000/-; బిడ్ పెంపుదల: రూ.50,000/-

లాట్-2: సామర్లకోట యస్ఆర్ఓ. నందు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.3978/2014, తేది.04-12-2014 ప్రకారము శ్రీ యలిశెట్టి శ్రీధర్‌రెడ్డి, తండ్రి: వై.సుబ్బారెడ్డి కి చెందిన యం॥ 0.95 సెంట్లు విస్తీర్ణముగల ఆస్తి ...
రిజర్వుధర: రూ.74,00,000/-; బయానా: రూ.7,40,000/-; బిడ్ పెంపుదల: రూ.50,000/-

లాట్-3: బిక్కవోలు యస్ఆర్ఓ. నందు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.531/2015, తేది.19-02-2015 ప్రకారము శ్రీ మానుకొండ సత్తిరెడ్డి, తండ్రి: మానుకొండ రామమూర్తికి చెందిన యం॥ 0.96 సెంట్లు విస్తీర్ణముగల ఆస్తి ...
రిజర్వుధర: రూ.74,00,000/-; బయానా: రూ.7,40,000/-; బిడ్ పెంపుదల: రూ.50,000/-

లాట్-4: బిక్కవోలు యస్ఆర్ఓ. నందు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.532/2015, తేది.27-07-2015 ప్రకారము శ్రీమతి మానుకొండ పద్మావతి, భర్త: సత్తిరెడ్డికి చెందిన యం॥ 0.90 సెంట్లు విస్తీర్ణముగల ఆస్తి ...
రిజర్వుధర: రూ.1,09,00,000/-; బయానా: రూ.10,90,000/-; బిడ్ పెంపుదల: రూ.50,000/-

లాట్-5: బిక్కవోలు యస్ఆర్ఓ. నందు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2364/2008, తేది.13-10-2008 ప్రకారము శ్రీ మానుకొండ సత్తిరెడ్డి, తండ్రి: రామమూర్తికి చెందిన ఆస్తి ... యం॥ 1.14 సెంట్లు విస్తీర్ణముగల స్థలము ...
రిజర్వుధర: రూ.1,71,00,000/-; బయానా: రూ.17,10,000/-; బిడ్ పెంపుదల: రూ.1,00,000/-

లాట్-6: బిక్కవోలు యస్ఆర్ఓ. నందు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1043/2013, తేది.27-07-2013 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం.2300/2013 ప్రకారము శ్రీమతి రొంద సుస్మిత, భర్త: ఆర్.శ్రీనివాసరెడ్డికి చెందిన ఆస్తి ... యం॥ 2.05 సెంట్లు విస్తీర్ణముగల స్థలము ...
రిజర్వుధర: రూ.1,25,00,000/-; బయానా: రూ.12,50,000/-; బిడ్ పెంపుదల: రూ.1,00,000/-

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో అందించిన లింక్‌ను చూడండి. (a) www.sbi.co.in (b) https://ebkray.in.
తేది: 18-09-2024 ప్రదేశము: హైదరాబాద్
సం/- (యస్.సాయిబాబా, సెల్: 9408709424), అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచి, సికింద్రాబాద్

విద్యుత్ సరఫరా వేళల్లో మార్పు

కడియం: టవర్‌లైన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని దుళ్ల గ్రామం పరిధిలోని వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలు మార్చినట్టు ఏపీ రామారెడ్డి తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి 12 గంటల వరకు వ్యవసాయ మోటార్లకు సరఫరా ఉంటుందన్నారు. ఈ మార్పును రైతులు గమనించాలన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, KAKINADA DIVISION
Short Tenders invited from contractors for NIT No.10 to 13/2024-25, Dt: 30.10.2024 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 4 works Est. cost of Rs.5.00 Lakhs to Rs.23.00 Lakhs.
Last Date for receipt of short tender notice Dt: 11.11.2024 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457
(R.Jayakar)
Executive Engineer, APEWIDC, KAKINADA.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

REAL ESTATE
■ 25 సెంట్లు భూమి 100 ఎర్ర చందనం మొక్కలు కలిపి స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. 7.5 లక్షలు మాత్రమే. 100 గ్రా. సిల్వర్ ఉచితం ✆ 96031 84207, 96661 66407 [B-782067]

Wanted

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP -40 వేలు, ఫ్రీ రూమ్+ భోజనం. HYD. Ph: 8317512135 [HA-98890]

■ HYD చేవెళ్లలోని కాలేజ్‌లో ఉంటూ పనిచేయడానికి భార్యాభర్తలు కావలెను. జీ: 15000 + వసతి. ఫోన్ : 8919737607, 8328443702 [SCA24000529]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [M-1253903]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ: 18K Ph: 9160900024/ 9640400073 [HA-796285]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



జన్మదిన శుభాకాంక్షలు
అనపర్తి నియోకజవర్గ మాజీ శాసనసభ్యులు
డా॥ సత్తి సూర్యనారాయణరెడ్డి M.S., గారు నేడు 63వ జన్మదినోత్సవం
జరుపుకుంటున్న శుభవేళ వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
వారు నిండు నూరేళ్లు ఆనందంగా గడపాలని మనసారా ఆకాంక్షిస్తూ...

N.C.R.కంపెనీ
కెనాల్‌రోడ్, అనపర్తి. ఫోన్ : 08857227225

శ్రీ వెంకటేశ్వరా రా & బాయిల్డ్ రైసుమిల్లు, దుప్పలపూడి
మే॥ పా॥ ఎస్.బుల్లిమోహనరెడ్డి, ఎస్.అచ్యుతరామారెడ్డి

సత్తి వెంకటరామారెడ్డి
వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు, అనపర్తి

శ్రీ శ్రీనివాస జ్యూయలర్స్
డి.వి.శేఖర్‌రెడ్డి, అనపర్తి. సెల్ : 98498 89666

హర్ష ఫ్యామిలీ రెస్టారెంట్ A/c
హర్ష టిఫిన్స్ & వెజిటేరియన్ మీల్స్ A/c
వసంత మెడికల్స్, వసంత ల్యాబ్
ప్రొ॥N.వెంకట్రావు, అనపర్తి. సెల్ : 9494123888



జయంతి ఫైనాన్స్ కార్పొరేషన్
మే॥ పా॥ కె.బసివిరెడ్డి, కె.వెంకటరామారెడ్డి
అనపర్తి. 08857-227391

రాధాకృష్ణ ఎగ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్
మేనేజింగ్ డైరెక్టర్ : తేతలి రాధాకృష్ణారెడ్డి
అనపర్తి. సెల్ : 94406 20555, 89782 50555

ది లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్
ప్రెసిడెంట్ : డి.నాగేంద్ర సత్యనారాయణరెడ్డి (దొరబాబు)
సెక్రటరీ : డి.నాగేంద్రరెడ్డి, మరియు
కార్యవర్గ సభ్యులు, అనపర్తి

వెంకట్రామా ఏజెన్సీస్
ప్రో : కె.వెంకటరామారెడ్డి
హెచ్‌పిసిఎల్ డీలర్స్, బొమ్మూరు-రాజమండ్రి. సెల్ : 98488 85959

ద్వారంపూడి వీర వెంకట రామారెడ్డి (తంబి)
శ్రీ సత్య ఎగ్‌ఎక్స్‌పోర్ట్స్
అనపర్తి. సెల్ : 94401 79459

శ్రీ అయ్యప్ప నేషనల్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
ప్రెసిడెంట్ : పడాల వెంకటరెడ్డి (శ్రీను), 9989555347
సెక్రటరీ & ఫౌండర్ : గొలుగూరి ధర్మారెడ్డి, 9649183399
మరియు కార్యవర్గ సభ్యులు, కెనాల్ రోడ్, అనపర్తి

మూర్తి ఏజెన్సీస్
ప్రో : కె.వెంకటరామారెడ్డి
హెచ్‌పిసిఎల్ డీలర్స్, వేమగిరి. సెల్ : 98488 85959

దేవర ఫ్యూయల్ స్టేషన్ & హెచ్‌పి పెట్రోల్‌బంక్, అనపర్తి
కర్రి పుత్రారెడ్డి, సాయిఈశ్వరరెడ్డి
రామసీతా డైరీఫాం
కర్రి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), ఎస్.వెంకటరెడ్డి (పాలకొల్లు)

చిర్ల వెంకటరెడ్డి శ్రీశ్రీశ్రీ పేరుళ్ళమ్మ అమ్మవారి కమిటీ
చిర్ల శ్రీనివాసరెడ్డి (GBR కాలేజ్)
చిర్ల పాపిరెడ్డి (చినరెడ్డి), కర్ణాటక

పులగం చిన్నారెడ్డి
అనపర్తి

శ్రీచక్ర ఆయిల్స్ & ఎక్స్‌ట్రాక్షన్ ప్రై. లిమిటెడ్
పేరా రామచంద్రపురం

T.V.V.సత్యనారాయణరెడ్డి
శ్రీ బాలబాలాజీ ఫైనాన్స్
అనపర్తి. 9849914685

కోనాల బుల్లిరెడ్డి
శ్రీ భవాని బుక్ ఎంపోరియం
డ్రైఫ్రూట్స్, కూల్‌డ్రింక్స్ షాపు
అనపర్తి. 98666 27838

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు శరణ్య ఎంపిక


బిక్కవోలులో శరణ్యను అభినందిస్తున్న హెచ్ఎం వీర ప్రభాకర్‌రావు

బిక్కవోలు: రాష్ట్రస్థాయి అండర్–17 బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు స్థానిక ఉన్నత పాఠశాల చెందిన క్రీడాకారిణి జామి శరణ్య ఎంపికయ్యిందని పాఠశాల హెచ్ఎం పళ్లా వీర ప్రభాకరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలోని అనపర్తిలో జరిగిన జిల్లా స్థాయి అండర్–17 బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన తొమ్మిదో తరగతి విద్యార్థి జామి శరణ్య రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైంది. వచ్చే డిసెంబర్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శరణ్యను పలువురు అభినందించారు.

అనపర్తి జీబీఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాత్వికరెడ్డి


సాత్వికరెడ్డిని అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

పెదపూడి: రాష్ట్ర స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీలకు అనపర్తి జీబీఆర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి తేతలి దీపక్‌శ్రీరామ్ సాత్వికరెడ్డి ఎంపికైనట్టు ఆ పాఠశాల హెచ్ఎం సీహెచ్ రామారావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అనపర్తిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్–17 బాల్‌బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో సాత్వికరెడ్డి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఆ విద్యార్థిని, శిక్షణ ఇచ్చిన పీఈటీలు మహేంద్రను పలువురు అభినందించారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు జోయల్


జోయల్‌తో ఉపాధ్యాయులు

రంగంపేట: రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థి ఎంపికైనట్టు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారథి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయిలో అనపర్తి బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్–14 బాలుర విభాగంలో తమ పాఠశాల విద్యార్థి బి. జోయల్‌షమ్మీ త్రోబాల్‌లో రాణించి రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్టు తెలిపారు. జోయల్‌ను పీడీ శైలను, ఉపాధ్యాయులు అభినందించారు.

సంపర విద్యార్థులు


సంపరలో రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

పెదపూడి: రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు సంపర జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాకుర్తి త్రిమూర్తులు తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికలు షేక్ పాతిమ, మోకమాటి ఆజ్య ఇటీవల అనపర్తిలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా త్రోబాల్ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీఈటీ ఉపాధ్యాయుడు శ్రీనివాసును గ్రామ సర్పంచి అద్దంకి మాచరమ్మ, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు జి.రామకృష్ణ, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మట్టా రామ అయ్యన్న , గ్రామ పెద్దలు అభినందించారు.

గైట్‌లో జాతీయ ఏకతా దినోత్సవం


ఏకతా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

రాజానగరం: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు జాతీయ ఏకతా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఏకతా ప్రతిజ్ఞ చేశారు. ఒక దేశం, ఒక జాతి అనే నినాదంతో భారతదేశ సమగ్రతను కాపాడడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని వైస్ ప్రిన్సిపాల్ మూర్తి ప్రశంసించారు. జాతీయ ఐక్యత, సమగ్రత, ప్రతిస్పందనలపై అవగాహన కలిగిస్తూ విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీన్ బి. శ్రీనివాసరాజు, డైరెక్టర్ గౌరీరెడ్డి, ఎన్ఎస్ఎస్ పీఓ బి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: మండల కేంద్రమైన సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చిట్టిబాబు ఆధ్వర్యంలో నేషనల్ ఇంటిగ్రిటీ డేను నిర్వహించారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని నేషనల్ ఇంటిగ్రిటీ డే గా జరుపుకొంటున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు సెమినార్, వ్యాసరచన నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామమైన సింగవరం నాగరత్నం కాలనీ వరకూ యూనిట్ ఫర్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమలో వైస్ ప్రిన్సిపాల్ హరేరామకృష్ణ, అధ్యాపకులు డాక్టర్ నాగేశ్వరరావు, సుబ్బారావు, ఎస్కే మదీనా, డాక్టర్ మాధవ్, మీనాక్షి, వాణి, వెంకటేష, ఫణీంద్ర, రాజశేఖర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో శ్రీరంగపట్నం విద్యార్థిని ప్రతిభ


ప్రవల్లిక

మధురపూడి: చెస్ పోటీల్లో శ్రీరంగపట్నం జెడ్పీహెచ్ స్కూల్‌కు చెందిన కొత్తపల్లి ప్రవల్లిక ప్రతిభ కనబరిచింది. ఇటీవల కర్నూలులో నిర్వహించిన చెస్ పోటీల్లో ఎస్‌జీఎఫ్ అండర్–19 బాలికల విభాగంలో పాల్గొని తన సత్తా చాటింది. తూర్పుగోదావరి జిల్లా తరపున ఆడి రాష్ట్ర స్థాయిలో 37 స్థాయి క్రీడాకారిణిగా నిలిచింది. ఆమెను హెచ్ఎం వెంకటేశ్వరరావు, పీడీ సత్యనారాయణ తదితరులు అభినందించారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు


కరకుదురులో దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్ సీతాపతిరావు

పెదపూడి: భూములకు సంబంధించి ఏ విధమైన సమస్యలు ఉన్నా గ్రామాల్లో నిర్వహిస్తున్న రీసర్వే గ్రామ సభల్లో రైతులు అర్జీలు దాఖలు చేసి పరిష్కారం పొందవచ్చని తహసీల్దార్ పీవీ సీతాపతిరావు అన్నారు. కరకుదురు గ్రామంలో బుధవారం సర్పంచ్ వుండ్రు చంద్రకళ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల ముంగిట నిర్వహిస్తున్న రీసర్వే గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ సభలో పేర్లు మార్పులు, భూ సరిహద్దులలో తేడాలు తదితర సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామ సభలో 42 దరఖాస్తులు అందాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ చిట్టితల్లి, సచివాలయం కార్యదర్శి బి.ప్రసన్నకుమార్, వీఆర్వో భాగయ్య, ఎన్డీఏ నాయకులు సింగినీడి నాగతిరుపతిరావు(దత్తుడు), సానా రాంబాబు, పాటంశెట్టి కాశీరాణి, తదితరులు పాల్గొన్నారు.

కానరాని దీపావళి శోభ

- పెరిగిన ధరలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- వెలవెలబోతున్న దుకాణాలు
- పల్లెల్లో తగ్గిన పండగ సందడి


కొనుగోలుదారులు లేక వెలవెలబోతున్న గాడాలలోని బాణసంచా దుకాణాలు

మధురపూడి: చిన్నవాళ్ల నుంచి పెద్దల వరకూ ఆనందంగా జరుపుకొనే పండగ దీపావళి. అయితే దీపావళి సందడి మండలంలో ఎక్కడా కానరావడంలేదు. వాతావరణంలో మార్పులు, ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ధరలు పెరగడంతో టపాసులు ఎక్కువగా కొనేందుకు ఆసక్తి చూపడంలేదు. దీంతో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాల వద్ద రద్దీ లేక వెలవెలబోతున్నాయి. మెట్ట ప్రాంతమైన రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల్లో 40 మందుగుండ సామానుల దుకాణాలను ఏర్పాటు చేశారు. కోరుకొండ మండలంలో 18, రాజానగరం మండలంలో 10, సీతానగరం మండలంలో 14 దుకాణాలను ఏర్పాటు చేశారు.

ధరల మంట

దీపావళి బాణసంచా ధరలు పెంచడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. మందుగుండు సామగ్రి వివిధ పేలుడు వస్తువులు రూ.50 నుంచి రూ.600 వరకూ ధర పలుకుతోంది. అలాగే ఫ్యామిలీ ప్యాక్‌లు రూ.600 నుంచి రూ.20 వేల వరకూ ఉంది. 23 రకాల పేలుడు సామగ్రి రూ.6 వేలు, 13 రకాల బాణసంచాకు రూ.3 వేల ధర ఉంది. ఈ ధరలు ఆకాశాన్నంటడంతో సాధారణ, మధ్యతరగతి ప్రజలు కొనే పరిస్థితిలేదు. గతంలో ఈసరుకులు రూ.600 నుంచి రూ.3వేల వరకు ఉండేది.

పోలీసు నిఘా



పోలీసుల నిఘాను అన్ని దుకాణాల వద్ద ఏర్పాటు చేశాం. కోరుకొండ మండలంలో 18 దుకాణాల వద్ద జాగ్రత్తలు తీసుకున్నాం. ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నిఘాను ఏర్పాటుచేశాం. అలాగే నిబంధనల ప్రకారం మంటలు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నాం. ఇసుక, నీరు అందుబాటులో ఉండేలా వ్యాపారులకు ఆదేశాలిచ్చాం. ప్రతి కేంద్రంలో పోలీసులుంటారు. జరుగుతున్న పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తాం.

– శ్యామ్ సుందర్, ఎస్సై, కోరుకొండ

పండగ సందడి లేదు



వ్యవసాయ కూలీలు, సన్న, చిన్నకారు రైతుల పరిస్థితి ఆశాజనకంగా లేదు. మందుగుండు సామగ్రి ధరలు బాగా పెరిగిపోయాయి. కొనలేని పరిస్థితి ఉంది. దీంతో పండగ సందడి లేకుండా పోయింది. దీపావళి సామగ్రి దుకాణాల వద్ద బారులు తీరాల్సింది పోయి, వెలవెలబోతున్నాయి.

– ఇండిగమెల్లి సత్యనారాయణ, మధురపూడి

